క్లుప్తంగా

'చర్య తీసుకోవాలి'



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని రెండు మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి కల్తీ మద్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నారని ఆ రెండు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ రేవెల్లి మమత భూపాలపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. మద్యం దుకాణాల్లో కంపెనీలకు చెందిన బ్రాండ్‌లు లభించడం లేదని, బ్రాండ్ పేర్లు గల మద్యాన్ని బెల్టు దుకాణాలకు సరఫరా చేస్తు సొమ్ము చేసుకుంటున్న నిర్వహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్: తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ అధ్యక్షతన సింగరేణి బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. పద్మశాలీల అభివృద్ధికి ఉద్యోగులు సేవలను విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చేరుపల్లి కృష్ణ ప్రసాద్, శ్రీధర్, డీపీఆర్‌ఓ సాయిని సతీష్‌కుమార్, నాగరాజు, కొండా రాజకుమార్, ఉమాదేవి, బిట్ల రాజా రవితేజ, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని అరుణాచలపురం గ్రామ సమీపంలో వాజేడు, భద్రాచలం రహదారిపై ఎస్సై వెంకటేశ్వరరావు సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి మంగళవారం వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను, వస్తువులను సోదాలు చేశారు.

టాటా మ్యాజిక్, ద్విచక్రవాహనం దగ్ధం



రేగొండ: మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన బైకని రాజేందర్‌కు చెందిన టాటా మ్యాజిక్, ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ విషయంపై రాజేందర్ తండ్రి మల్లయ్య పోలీస్‌స్టేషన్‌లో అనుమానితుడైన లింగంపల్లి శ్రీధర్‌పై ఫిర్యాదు చేశాడు. లింగంపల్లి శ్రీధర్ పాత కక్షలు మనస్సులో పెట్టుకుని రాజేందర్ ఇంట్లోకి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేసి, ఇంటి ముదు ఉన్న పల్సర్‌బైక్, టాటా మ్యాజిక్‌కు నిప్పటించడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఓంపాల్ తెలిపారు.

ప్రమాదవశాత్తు ఇల్లు..



చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన ఈర్ల అక్కమ్మకు చెందిన రేకుల తడుకల ఇల్లు ప్రమాదవశాత్తు సోమవారం అర్ధరాత్రి దగ్ధమైంది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు రూ.40వేల నగదు, తులం బంగారం కాలిపోయినట్లు బాధితురాలు ఈర్ల అక్కమ్మ పేర్కొన్నారు. దాదాపు రూ.లక్ష ఇరవై వేల ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.రాజు మంగళవారం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, స్థానికులు ఐలయ్య, తదితరులు ఉన్నారు.

రూ. 5లక్షల బీమా చెక్కు అందజేత

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన ఎయిర్‌టెల్ ప్రమోటర్ నాగూర్ వలీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకు ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును మంగళవారం ఎస్సై దేవేందర్, ఆ బ్యాంక్ జోనల్ మేనేజర్ శంకర్, లిక్కి నర్సింగ్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కుమారస్వామి, రవికాంత్, రఫీ, డిస్ట్రిబ్యూటర్ నరేష్ పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



చిట్యాల: అక్షింతలు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు



వెంకటేశ్వర్లపల్లిలో..

చిట్యాల: మండలంలోని దూద్‌పల్లి గ్రామంలో గడప గడపకు శ్రీరాముని అక్షింతలు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర గ్రామ సంచాలన సమితి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ చిట్యాల ఖండ ప్రచారక్ ఎలికట్టె మహేందర్, గ్రామస్తులు ముప్పిడోజు సాయికిరణ్, లక్ష్మణ్, శివ, రాజు, శశికుమార్ పాల్గొన్నారు.

మల్హర్: శ్రీరాముడి అంక్షింతలను మంగళవారం మండలంలోని మల్లారం గ్రామంలో సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటికీ భక్తులకు పంపిణీ చేశారు. ఎంపీటీసీ ప్రకాశ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, సుంకు రాము పాల్గొన్నారు.

రేగొండ: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి పూజిత అక్షింతలు మంగళవారం మండలంలోని రాయపల్లి గ్రామంలో శ్రీరామ భక్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు దాసరి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అమృతరెడ్డి, రాజశేఖర్, రమేష్, సాంబమూర్తి పాల్గొన్నారు.

కొత్తపల్లిగోరిలో..

కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చేరుకున్న శ్రీరాముడి పూజిత అక్షింతలను ఆలయ ప్రధాన అర్చకులు నంది విజయ్‌కుమార్ శాస్త్రీ మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. వీటిని ఇంటి పూజా మందిరంలో ఉంచాలని, జనవరి 22న సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి అక్షింతలు శ్రీరాముడి విగ్రహానికి, ఇష్ట దేవునికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురుమామిడి రజిత, నంది శివకుమార్ శాస్త్రీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మల్హర్: అంక్షింతలతో శోభాయాత్ర చేస్తున్న భక్తులు



రేగొండలో..

ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా చూసుకోవాలి



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

కాటారం: ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేసే క్రమంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. మండలంలోని కాటారం, కొత్తపల్లి, బయ్యారం సీఎస్‌సీ కేంద్రాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను మంగళవారం ఎంపీడీఓ పరిశీలించారు. దరఖాస్తులో ఆర్జిదారుడు పేర్కొన్న ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. ఆన్‌లైన్ ఎంట్రీ వేగవంతం చేసి నిర్ణత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు చీర్ల రజిత, అపర్ణ, జ్యోత్స్న, తదితరులు ఉన్నారు.

కనుకునూర్‌లో వైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యాధికారి

మహాముత్తారం: మండలంలోని కనుకునూర్‌లో మంగళవారం మండల వైద్యాధికారి సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 46 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి గ్రామస్తులకు పరిసరాలు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడమిక్ సబ్‌యూనిట్ ఆఫీసర్ రమేష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్లు పరమేశ్వర్, రవీందర్, ఏఎన్‌ఎంలు సూర్యకళ, భూలక్ష్మి, ఆశ వర్కర్లు మమత, సంతోష, మీనా పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రవేశాలకు ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్స్‌పాల్ వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి అడ్మిషన్లతో పాటు7, 10 తరగతి ఖాళీలకు విద్యార్థులు ఈనెల 12 నుంచి 22 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను సీజీజీ ద్వారా సమర్పించాలన్నారు. ఓసీ విద్యార్థులకు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 చెల్లించాలని వెల్లడించారు. ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

గణపురం: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని పోబైల్ పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థులతో గణపురం పోలీసులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారని తెలిపారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైనా మత్తు పదార్థాల వినియోగం, సరఫరాకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సాంబమూర్తి

మరుగుదొడ్లు ఇలా.. భక్తులకు ఎలా?

- శాశ్వత నిర్మాణాలకు మరమ్మతులు కరువు
- భక్తులకు తప్పని తిప్పలు



జంపన్నవాగు సమీపంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలోని శాశ్వత మరుగుదొడ్లకు మరమ్మతులు కరువైయ్యాయి. జాతరకు ముందస్తుగా బుధ, గురు, శుక్ర, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు అమ్మవార్ల దర్శనానికి తరలివస్తున్నారు. మేడారంలో భక్తులు విడిది చేసే ప్రధాన ప్రాంతాలైన చిలుకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్, జంపన్నవాగు, ఆర్‌డబ్ల్యూఎస్ డార్మెంటరీ సమీపంలో, తదితర చోట్ల శాశ్వత మరుగుదొడ్లు నిర్మించారు. ఈ ప్రాంతాల్లో జాతర లేని సమయంలో నిత్యం వచ్చే భక్తుల కోసం అధికారులు వాటి మెయింటెనెన్స్ కూడా చేపట్టాలి. కాగా ఇప్పటి వరకు అలాంటి చర్యలు తీసుకున్న దాఖలావు లేవు. జాతర సమీపిస్తుండటంతో ఇప్పటికే వేలాది మంది భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. భక్తులకు అందుబాటులో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. జాతరకు ముందుగా వచ్చే భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సీతక్క సంబంధిత శాఖ అధికారులను ఆదేశించిన ఆ దిశగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు.

పైపై పనులకే మొగ్గు..

ఈసారి జాతరలో భక్తులకు సకల ఏర్పాట్లతో పాటు అభివృద్ధి పనులతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి సీతక్క, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి సెలవులు కూడా రావడంతో భక్తుల తాకిడి తీవ్రంగా ఉండనుంది. శాశ్వత మరుగుదొడ్ల మెయింటెనెన్స్‌తో పాటు సుమారు 4 వేల తాత్కాలిక జీఏ షీట్స్ మరుగుదొడ్లు నిర్మాణం, తాగునీటి సౌకర్యార్థం బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు కూడా ఈ పనులు మొదలుకాలేదు. ఇంకా 40 రోజుల సమయం మాత్రమే మిగిలడంతో జాతర 'ఆ నాలుగు రోజులే' అన్నట్లుగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వ్యవహరిస్తున్నారు.

అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు



మాట్లాడుతున్న ఎస్సై షేక్ మస్తాన్

గోవిందరావుపేట: కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి మంగళవారం పస్రా పరిధిలోని మచ్చాపూర్ గోత్తికోయగుంపును ఎస్సై షేక్ మస్తాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామంలో ఎమైన సమస్యలు ఉంటే తమను సంప్రదించాలన్నారు.

స్నాక్స్ పంపిణీ



అల్పాహారం అందజేస్తున్న దాతలు

కాళేశ్వరం: కాళేశ్వరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ విద్యాకమిటీ వైస్ చైర్‌పర్సన్ బందెల రాజేశ్వరి జ్ఞాపకార్థం కుమారులు బందెల పనస్, బన్నీలు 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం అల్పాహారం, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మమత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పరామర్శిస్తున్న బీజేపీ నాయకుడు సత్యపాల్‌రెడ్డి

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామానికి చెందిన మచ్చ సరిత, బొమ్మ ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ మంగళవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు శ్రీకాంత్, నాంపెల్లి వీరేశం, అంబరగొండ బుచ్చయ్య, కిష్టారావు, వంగ నరేష్, దాసరి కుమార్, చిరంజీవి, క్రాంతి, రమేష్, గజ్జి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆశిరెడ్డిపల్లిలో..

మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి దబ్బెట వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఆయన వెంట గుర్రం నాగరాజు, చిలుక ప్రణీత్, కుమార్ ఉన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ రద్దు

వెంకటాపురం(కె): ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీని రద్దు చేసినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఉయిక శంకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పాత కమిటీని రద్దు చేశామని త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. మండల, డివిజన్ జిల్లా కమిటీలను కొత్తవి ఏర్పాటు చేసి ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఆదివాసీ చట్టాలు హక్కుల సాధనకు ఉద్యమించేందుకు ఆదివాసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయిక గోని, తాటి నాగరాజు, బొగ్గుల సమ్మయ్య, ఇర్ప రాజు, జగన్, రాజేష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఉయిక శంకర్

ఎస్సైకి సన్మానం



ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

మంగపేట: గతంలో మంగపేట ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లి తిరిగి తాడ్వాయి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ననిగంటి శ్రీకాంత్‌రెడ్డిని జ్వాలా యూత్, ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం మల్లురులో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, ఉపాధ్యక్షుడు పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, కార్యదర్శి బండపెల్లి రవిగౌడ్, ఆత్మకూరి సతీష్ ఉన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఐలేష్

మహాముత్తారం: ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఐలేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మాదారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ.. పీఎం జీవనజ్యోతి, పీఎం సురక్షాబీమా, ఏపీవై వంటి సౌకర్యాల గురించి వివరించారు. ప్రతీ ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హరి, మహిళ సంఘాలు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప మాలధారులు



శబరిమలకు బయలుదేరిన స్వాములు

ఏటూరునాగారం: 41 రోజుల పాటు దీక్ష పాటించిన అయ్యప్పస్వామి మాలధారులు మంగళవారం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడిదారణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని స్వాములంతా అక్కడి చేరుకొని ఇరుముడిదారుణ కార్యక్రమానికి హాజరు కాగా కుటుంబ సభ్యులు వారి ఇరుముడిలో బియ్యం పోసి కానుకలను సమర్పించారు. అనంతరం శమరిమలై తరలివెళ్లారు. సత్యం, శంకర్, నర్సింగరావు, కార్తీక్, సమ్మయ్య, మణికంఠ, నాగరాజు పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

ఆత్మకూరు : ఎయిడ్స్ నిర్మూలనలో అందరు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎయిడ్స్ నిర్మూళలపై మంగళవారం అవగాహన కల్పించారు. వైఆర్‌జీ కేర్ లింగ్ వర్కర్ లింగ్ స్కీం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, మెమోంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఎయిడ్స్ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతగిరి రాజు, ఎంపీఓ చేతన్‌కుమార్ రెడ్డి, కార్యదర్శి యాదగిరి , ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన

శాయంపేట : మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన శ్రీరామదాసు భజన మండలి సభ్యులు మంగళవారం తిరుమలతిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన చేశారు. ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు, రాత్రి 8 నుంచి 11 గంటల వరకు అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా భజన గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు సిద్ధసాయిరెడ్డి, భూషబోయిన రాజు, అడప శ్రీకాంత్, బుచ్చయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రవిచంద్ర, కిష్టయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

108 వాహన సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న నరేశ్

కాటారం: ఆరోగ్య కేంద్రానికి నూతనంగా ఏర్పాటు చేసిన 108 నియంటల్, ఫ్రీ హౌస్ సర్వీసెస్ వాహన సేవలపై మంగళవారం వైద్యాధికారిని మౌనిక ఆధ్వర్యంలో ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు అవగాహన కల్పించారు. వాహనంలో ఏర్పాటు చేసిన నూతన మెడికల్ పరికరాలు, వినియోగం, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి మూడేళ్ల వయసు గల బిడ్డ వరకు వాహన సేవలు ఎలా ఉపయోగపడుతాయో 108, 102 జిల్లా మేనేజర్ నరేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.